క్లుప్తంగా

విరాళం



జఫర్‌గఢ్: తమ్మడపల్లి (జి)లో ఉన్న దూడల మల్లన్న గుడి ఎదుట మండపాన్ని నిర్మించేందుకు సర్పంచ్ అన్నెపు పద్మ అశోక్ రూ.24 వేలు విరాళంగా ఆలయ నిర్వాహకులకు శనివారం అందజేశారు. కూరపాటి రాజేందర్, గ్రామస్తులు గద్ద కొంరయ్య, వేల్పుల మల్లయ్య, యాదగిరి, సంపత్, రమేష్, సతీష్, నాగరాజు, కుమార్ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి గుడికి మైక్‌సెట్ అందజేత



జఫర్‌గఢ్: మండలంలోని హిమ్మత్‌నగర్ ఆంజనేయస్వామి గుడికి సుగుణమ్మ జ్ఞాపకార్థం భర్త వెంకటయ్య, కుమారులు సాంబరాజు, సంపత్ రూ.15 వేల విలువ చేసే మైక్‌సెట్‌ను గ్రామస్తుల సమయంలో సర్పంచ్ తాటికాయల అశోక్‌కు శనివారం అందజేశారు. మాజీ ఉప సర్పంచ్ నాగయ్యరాజు, సంజీవ, సాయిలు, యాకయ్య, సంతోష్‌కుమార్, మల్లేష్, మనోహర్‌రెడ్డి, సోమయ్య, నాగయ్య, రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సోమేశ్వరాలయంలో 'బాలయేసు' మొక్కులు



దేవరుప్పుల: మహాశివరాత్రిని పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ పదో తరగతి విద్యార్థులు పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మినరసింహస్వామి దేవాలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే యాదగిరిరెడ్డిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఉపాధ్యాయులు మదన్‌మోహన్,శైలజ, కృష్ణవేణి, ఖాజా పాల్గొన్నారు.

అభినందనీయం



చిల్పూరు: కాకతీయుల కాలంలో నిర్మించిన శివాలయం అభివృద్ధికి దాతల సాయం అభినందనీయమని ఆలయ చైర్మన్, మాజీ సర్పంచ్ సాదం వెంకటయ్య అన్నారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో దాతల సాయంతో పూర్తి చేసిన శివాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి శివరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఎంపీటీసీ సాదం నర్సింహులు, పుట్ట కిరన్‌రెడ్డి, దొంత బాలరాజు, పోలు వెంకట్, పుట్ట బాపురెడ్డి ఉన్నారు.

కార్మికుల సంక్షేమానికి పాలకులు పాటుపడాలి



దేవరుప్పుల: అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం పాలకవర్గాలు పాటుపడాలని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం (బీఎస్‌ఆర్‌కేఎస్) రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాచమల్ల కొమురయ్య డిమాండ్ చేశారు. శనివారం అప్పిరెడ్డిపల్లెలో మృతి చెందిన పెయింటింగ్ కార్మికుడు నాగారపు ఎల్లయ్య మృతదేహానికి ఆయనతోపాటు జిల్లా అధ్యక్షుడు వాతల యాదగిరి నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ వస్తే అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతామన్న సీఎం కేసీఆర్ ఆచరణలో ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. జీవనోపాధి లేక కెమికల్‌తో కూడిన పెయింట్ పనులు చేపట్టడంతో అనారోగ్యానికి గురై మృతి చెందుతున్న కుటుంబాలను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. జిల్లా కార్యదర్శి కొమ్మగల్ల కృష్ణ, కార్యవర్గ సభ్యులు బలుగుల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు నాగారపు యాకయ్య, యాకయ్య, రమేష్, కుమార్ పాల్గొన్నారు.

సన్మానం

ధర్మసాగర్ : మండల కేంద్రానికి చెందిన కళాకారుడు నక్క సుమన్ ఇటీవల నంది అవార్డు అందుకోగా హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్, ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాట్లాడారు. సుమన్‌కు నంది అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

జనగామ: వీవర్స్ కాలనీలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పూజలు



జనగామ: శ్రీరాంనగర్ ఆలయంలో పూజలు



జనగామ: శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు



శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. శనివారం శనిత్రయోదశి మహాశివరాత్రి ఒకే రోజు కావడంతో ప్రాతఃకాలం నుంచే ఆలయాల్లో భక్తుల కోలాహలం ప్రారంభమైంది. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, యజ్ఞం, జాగరణలు, వీధిభాగవతాలతో శివరాత్రి వేడుకలను భక్తులు కనులపండువగా నిర్వహించారు. పలు ఆలయాల్లో జాతరలు ప్రారంభమయ్యాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అధికారులు, పోలీసులు ప్రత్యేక ఏర్పాటు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



బచ్చన్నపేట: కొడవటూరులో శివలింగ దర్శనానికి బారులుదీరిన భక్తులు



దేవరుప్పుల శివాలయంలో..



జనగామ: గీతాశ్రమంలో పూజలు



కొడవటూరులో పూజ చేస్తున్న డీసీపీ సీతారాం, భక్తులు



లింగాలఘణపురం: వనపర్తి శివాలయంలో..



రఘునాథపల్లి శివాలయంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: పూజ చేస్తున్న ఏసీపీ రఘుచందర్



జఫర్‌గఢ్‌లో..



పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో కల్యాణం తిలకిస్తున్న ప్రముఖులు



జనగామ రూరల్: పెంబర్తిలో పూజ చేస్తున్న భక్తులు



చిల్పూరు: పల్లగుట్ట శివాలయంలో..



నర్మెట: మచ్చుపహాడ్‌లో..



స్టేషన్‌ఘన్‌పూర్: క్యూలో నిల్చున్న భక్తులు



కొడకండ్ల శివాలయంలో..

ప్రతి నీటి చుక్కను పొదుపు చేయాలి



ఇంకుడుగుంత నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ ప్రత్యూషారెడ్డి

చిల్పూరు: ప్రతీ నీటి చుక్కను పొదుపు చేస్తేనే వేసవిలో నీటికి ఇబ్బంది ఉండదని సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి అన్నారు. మండలంలోని శ్రీపతిపల్లిలో ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. ఉప సర్పంచ్ గొంగిడి అనూరాధకృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, నాయకులు కొయ్యడ రాందాసు, డాక్టర్ గుర్రపు వెంకటేశ్వర్లు, ఉడుత వెంకన్న, గడ్డం సిద్ధయ్య, కొయ్యడ శ్రీనివాస్, కొంరయ్య పాల్గొన్నారు.

భక్తుల సమక్షంలో వార కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తుల సమక్షంలో అర్చకులు రవీందర్ శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ వారకల్యాణం నిర్వహించారు. ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు పర్యవేక్షించారు. బెంగళూరుకు చెందిన గౌడుగుటూరి వెంకటాద్రి-విజయలక్ష్మి, సంజన, సందీప్ కుటుంబం అన్నదానం చేశారు. చిర్ర నాగరాజు, కుంచాల సంపత్‌రాజు, జంగిటి కుమార్, వేల్పుల గట్టయ్య, రమేష్, వీరన్న, శ్రీలత, మల్లికార్జున్, హరిశంకర్, మహేష్, విశాల్, మహేష్ ఉన్నారు.

వైభవంగా పంచకోసు కల్యాణం



శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి దంపతులు

జనగామ: జనగామ మండలం చీటకోడూరు శ్రీ పంచకోసు రామలింగేశ్వర స్వామి కల్యాణ వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు కాసోజు రాజేశ్వరాచార్యులు అర్చక బృందం ఆధ్వర్యంలో ఆలయ 62వ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. శివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకుని సాయంత్రం 4.45 గంటలకు. ఉత్తరాషాఢ నక్షత్ర కర్కాటకటగ్న సుముహూర్తమున శ్రీ రామలింగేశ్వర స్వామి వివాహ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవోపేతంగా జరిపించారు. అంతకు ముందు ఎదుర్కోళ్ల కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం పోసి.. పట్టు వస్త్రాలు, కానుకలను సమర్పించారు. రాత్రి 8 గంటలకు శ్రీ పర్వతాల మల్లికార్జునస్వామి పెద్ద పట్నం, కల్యాణమహోత్సవం అనంతరం జూకంటి తిరుపతి సమ్మయ్య రాజు బృందం ఆధ్వర్యంలో ఒగ్గుకథ నిర్వహించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి కల్యాణ వేడుకల అనంతరం ఉత్సవ మూర్తులతో వాడ వాడలా ఊరేగింపు నిర్వహించారు. సర్పంచ్ కొత్త దీపక్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఒంటేరు శ్రీనివాస్‌రెడ్డి, నిర్వాహకులు కొత్త కరుణాకర్‌రెడ్డి, మాశెట్టి వెంకన్న తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణ కమిటీ ఎన్నిక

కొడకండ్ల: సద్గురు సేవాలాల్, మేరమాయాడి గుడి సేవాలాల్ భవన నిర్మాణ మండల కమిటీని శనివారం మండలకేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, అధ్యక్షుడిగా రాగ్యానాయక్, ఉపాధ్యక్షులుగా వీరన్న, బాబునాయక్, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ వీరన్ననాయక్, కార్యదర్శులుగా రాయుడు, సురేందర్, కిషన్‌లు, సంయుక్త కార్యదర్శులుగా నరేందర్, రమేష్, దూమానాయక్, కోశాధికారిగా మహేష్‌నాయక్, ముఖ్య సలహాదారుగా అభిమన్‌గాంధీనాయక్, సలహాదార్లుగా భిక్షపతి, జాటోత్ రాములు, రామ్మూర్తి, తుకారాంలు ఎన్నికయ్యారు. కమిటీ అధ్యక్షుడు రాగ్యానాయక్‌ను డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి సన్మానించి అభినందనలు తెలిపారు.



రాగ్యానాయక్‌ను సన్మానించిన కేవీఆర్

ఉషాదయాకర్‌రావు జన్మదిన వేడుకలు



పాలకుర్తి: పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉష జన్మదినం పురస్కరించుకొని శనివారం క్యాంపు కార్యాలయంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో మంత్రి ఎర్రబెల్లి స్వీట్ తినిపించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

దేవరుప్పుల: రాజకీయం, స్వచ్ఛంద కార్యక్రమాలతో ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు దంపతులు నిరంతర సేవలు సమాజహితం కోరేలా ఉంటాయని ఎంపీపీ బస్వ సావిత్రిమల్లేషం అన్నారు. శనివారం సీతారాంపురం శివాలయంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషా జన్మదిన వేడుకలు పురస్కరించుకొని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం అనాథ శరణాలయంలో వృద్ధులకు అన్నదానం చేశారు. సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీగల దయాకర్, రవి, మార్కెట్ వైస్ చైర్మన్‌క్రిష్ణమూర్తి,గ్రంథాలయ డైరెక్టర్ భిక్షపతి,ఉప సర్పంచ్ యాకుబ్ పాషా, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బస్వ వెంకన్న పాల్గొన్నారు.

ప్రమాదపుటంచున ప్రయాణం

- శిథిలావస్థకు చేరిన వెల్ది బ్రిడ్జి
- ఆరడుగుల లోతు గుంతలు
- పట్టించుకోని అధికారులు



శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి, (ఇన్‌సెట్‌లో) రోడ్డుపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలు

రఘునాథపల్లి: మండల కేంద్రానికి అనుసంధానంగా ఉన్న ఆ రహదారి అధ్వానంగా మారింది. రఘునాథపల్లి నుంచి వెల్ది గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలోని వాగువద్ద బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. దీంతో అక్కడ రోడ్డు మధ్యలో ఏకంగా ఆరడుగుల మేర గోతులు ఏర్పడ్డాయి. గత వర్షాకాలంలో ఈ దుస్థితి ఏర్పడినా సంబంధిత అధికారులు కనీస చర్యలు చేపట్టడం లేదు. బ్రిడ్జి పునర్నిర్మాణం పక్కన పెడితే, మరమ్మతు చేయడం లేదు. దీంతో వెల్ది నుంచి రఘునాథపల్లికి ప్రజలు ప్రమాదపుటంచున రాకపోకలు సాగిస్తున్నారు. శిథిలావస్థకు చేరిన వెల్ది స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణానికి ఏడాది క్రితం నిధులు మంజూరైనా పనుల ఊసేలేదు. ఈ రహదారి గుండా అశ్వరావుపల్లి, జాఫర్‌గూడెం, కుసుంబాయితండా తదితరల గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు మధ్యలో ఏర్పడిన లోతైన గుంతలతో రాత్రి సమయంలో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయమై పీఆర్ డీఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా నూతన బ్రిడ్జి నిర్మాణానికి రూ.32 లక్షలు మంజూరయ్యాయని, ఇటీవలనే టెండర్ ప్రక్రియ పూర్తయిందని త్వరలో పనులు చేపడుతామని పేర్కొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే..



భారీ వర్షాలకు బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకొంది. బీటీ రోడ్డుపై లోతైన గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం పాలకుల దృష్టికి తీసుకెళ్లగా ఏడాది క్రితం రూ 32 లక్షలు నిదులు మంజూరయ్యాయి. ఇప్పటికే పలు మార్లు అధికారులతో ఈ విషయం చర్చించా. అధికారులు నిర్లక్ష్యం వీడి పనులు చేపట్టాలి.

– కొయ్యడ మల్లేష్, సర్పంచ్, వెల్ది

రెయిలింగ్‌ను ఢీకొట్టిన లారీ

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు డివైడర్‌ను, రెయిలింగ్‌ను లారీ ఢీకొట్టిన సంఘటన శనివారం జరిగింది. సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాలు.. నర్సంపేట నుంచి సికింద్రాబాద్‌కు బియ్యం లోడ్‌తో లారీ ఉదయం బయలుదేరింది. కాగా, ఘన్‌పూర్ బస్టాండ్ సమీపాన డ్రైవర్ అజాగ్రత్తతో లారీ అదుపుతప్పి రోడ్డుపై ఉండే రేయిలింగ్‌ను, డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో లారీ డ్రైవర్ ఎండీ.జహంగీర్‌తో పాటు ఎవ్వరికీ ఎలాంటి గాయాలు కాలేదు. రేయిలింగ్, డివైడర్, విద్యుత్ పోల్ డ్యామేజ్ అయ్యాయని నేషనల్ హైవే అథారిటీ వారి ఫిర్యాదు మేరకు డ్రైవర్ జహంగీర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

బచ్చన్నపేట: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకెళ్లాలని అచలయోగ ఫౌండేషన్ చైర్మన్, ప్రవాస భారతీయుడు రాపెల్లి శ్రీధర్‌స్వామి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో శ్రీ రామకృష్ణ పరమహంస జన్మదినోత్సం సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి శనివారం పాఠశాల ఆవరణలో బహుమతులను ప్రదానం చేశారు. అలాగే గత ఏడాది ఎస్‌ఎస్‌సీలో 10 జీపీఏ సాధించిన విద్యార్థి ఉమేష్‌కు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కరస్పాండెంట్ కరికె ప్రసాద్ బాబు, కరికె ఉర్మిళ, ప్రిన్సిపాల్ నిమ్మ రాం రెడ్డి, ఉపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, భాస్కర్, మహేష్, నూరిన్, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థికి నగదు అందజేస్తున్న శ్రీధరస్వామి

చలి వేంద్రం ఏర్పాటు

మండల కేంద్రంలో అచల యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఫౌండేషన్ అధ్యక్షుడు మహాయోగి శ్రీ బ్రహ్మానంద శ్రీధరస్వామి శనివారం ప్రారంభించారు. సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, నాయకులు బుచ్చిరాజు, ఉపేందర్‌రెడ్డి, నరేందర్, సందీప్, రమేష్, శాంతయ్య పాల్గొన్నారు.

మోసపూరిత వాగ్దానాలతో కేసీఆర్ పాలన



మాట్లాడుతున్న రాంమోహన్‌రెడ్డి

దేవరుప్పుల: మోసపూరిత వాగ్దానాలతో కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రాంమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పడమటితండా(పెద్దతండా)లో ప్రజా గోస- బీజేపీ భరోసా కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు బాగాల నవీన్ రెడ్డి అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. మోదీ సర్కార్ శాశ్వత ప్రాతి పదికన నిధులు అమలు చేస్తుంటుంటే పేర్లు మార్చి కేసీఆర్ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. రాజశేఖర్ గౌడ్ , తిరుపతి నాయక్, రాజు ఉన్నారు.

క్లుప్తంగా

విద్యార్థినికి ఎంఫిల్

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీ గూడెం ఎస్సీ కాలనీకి చెందిన పార్నంది పోషయ్య - చిలుకమ్మలకు సుష్మ, శిరీష, కుమారుడు శ్రీనివాస్ ఉన్నారు. శిరీషకు చిన్న నాటి నుంచి చదువంటే ఎంతో మక్కువ. ఆమె ఇంటర్ చదువుతున్న రోజుల్లో తండ్రి మృతి చెందాడు. దీంతో శిరీషకు అక్క సుష్మ సాయమందించింది. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో శిరీషన పరిశోధన పూర్తి చేసింది. దీంతో కేయూ పరీక్షల నియంత్రణ అధికారి మల్లారెడ్డి ఎంఫిల్ ప్రదానం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ అంజనీదేవి, ఎంపీటీసీ నర్సింహులు, వెంకటస్వామి, పోలు వెంకట్‌లు అభినందించారు.

'డబుల్' లబ్ధిదారుల ఎంపిక

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లిలో నిర్మించిన 30 డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు తహసీల్దార్ అన్వర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రకటించారు. శుక్రవారం సర్పంచ్ గవ్వాని విజయనాగేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో అర్హుల జాబితాకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. 30 ఇళ్లకు వచ్చిన అనేక దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేశామన్నారు. ఎంపీటీసీ కేమిడి రమ్యరాజు, డిప్యూటీ తహసీల్దార్ గంగామణి, ఆర్‌ఐలు బలరామస్వామి, అన్వేష్, పంచాయతీ కార్యదర్శి శివాజీ పాల్గొన్నారు.

10జీపీఏ సాధించాలి

లింగాలఘణపురం: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పోటీతత్వంతో చదివి 10 జీపీఏ సాధించాలని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు ఘంటా రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పునకు సహకరించాలి

చిల్పూరు: గ్రామంలో రోడ్డు వెడల్పునకు ప్రజలు సహకరించాలని సర్పంచ్ కర్నకంటి స్వప్న కోరారు. మండలంలోని నష్కల్ గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్ల నిర్మాణం కోసం రోడ్డు వెడల్పు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. జనాభాతో పాటు, వాహనాల సంఖ్య పెరగడం, అందుకు తగ్గట్టుగా డ్రెయినేజీ లేకపోవడంతో రోడ్డు వెడల్పు చేస్తున్నామని ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిర్ర రాజు, కార్యదర్శి స్నేహ, పుల్యాల రాజు, మహేందర్, బాలస్వామి, వేమన, సంపత్, ఎల్లయ్య, చిర్ర శంకర్, రాములు, రాంనర్సయ్య, రంగు రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు అడ్‌హక్ పద్ధతిలో నిర్వహించాలి

దేవరుప్పుల : ఉపాధ్యాయుల పదోన్నతులు అడ్‌హక్ పద్ధతిలో నిర్వహించాలని పీఆర్టీయూ జనగామ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త జిల్లాలు, జోన్‌లకు అనుగుణంగా లేని కొన్ని సమస్యలతోపాటు జీఓ 317 ఉత్తర్వుల అమలులో జరిగిన తప్పిదాలను ప్రభుత్వం సవరించకపోవడంతో కోర్టు ఆశ్రయించడం అనివార్యంగా మారిందన్నారు. త్వరలో వార్షిక పరీక్షలు, మూల్యాంకనం, ఎన్నికల వంటి ఉద్రిక్తత వాతావరణంలో, పదోన్నతుల్లో అన్యాయం జరుగకుండా అడ్‌హక్ పద్ధతిలో నిర్వహించాలన్నారు.

భూకంప బాధితులకు సహకారం

జనగామ రూరల్: టర్కీ భూకంప బాధితులకు జనగామలోని అన్ని మజీద్ మోమీన్ యూత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.35,830 ఆర్థిక సాయం ఆన్‌లైన్ ద్వారా అందజేసినట్టు ముస్లిం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ నాయకుడు జమాల్ షరీఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరింతమంది టర్కీ బాధితుల కోసం సహకారం అందించాలని కోరారు.

మిస్సింగ్ కేసు నమోదు

చిల్పూరు: మండలంలోని దేశాయితండా పంచాయతీ పరిధిలోని సీతతండాకు చెందిన భూక్య సంగీత (19) ఈనెల 19 నుంచి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వినయ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. భూక్య బుజ్జమ్మ- మేగ్యల కూతురు సంగీత 19న ఇంట్లో నుంచి బయటకు వెళ్లిందని రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

రూ.10వేల సాయం

జఫర్‌గఢ్: మండల కేంద్రానికి చెందిన కాట రాజమ్మ రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందగా.. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తన కడియం ఫౌండేషన్ ద్వారా అందజేసిన రూ.10వేలను సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, ఫౌండేషన్ సభ్యులు బానోత్ రాజేష్‌నాయక్‌కు బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. కుల్లా మోహన్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సొంటిరెడ్డి సంపత్‌రెడ్డి, సర్పంచ్‌లు మల్లేశం, పార్వతి రవి, దేవిరవినాయక్, దేవేందర్‌నాయక్, ఎల్మకంటి నాగరాజు ఉన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు


జనగామ: ఆర్టీసీ చౌరస్తాలో..


జనగామ: సీఎం అభిమాన సంఘం ఆధ్వర్యంలో..


నర్మెట: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కేసీఆర్ అభిమానులు మండలాలు, గ్రామాల్లో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కేసీఆర్ పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై నాయకులు ఈసందర్భంగా ఆయనను కొనియాడారు. పలు చోట్ల నేతలు మొక్కలు నాటారు. జిల్లాలో నిర్వహించిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జెడ్పీ చైర్మన్ సంపత్, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


చిల్పూరు: పాలాభిషేకం చేస్తున్న జెడ్పీ చైర్మన్


స్టేషన్‌ఘన్‌పూర్: కేక్ కట్ చేస్తున్న బెలిదె వెంకన్న


జనగామ రూరల్: ఉపాధి పనుల వద్ద..


కేక్ కట్ చేస్తున్న డాక్టర్ సుగుణాకర్‌రాజు


కొడకండ్ల: కొడకండ్లలో కేక్‌కట్ చేస్తున్న కేవీఆర్


లింగాలఘణపురం: మండల కేంద్రంలో..


బచ్చన్నపేటలో..

టైలరింగ్ శిక్షణతో స్వయం సమృద్ధి


రికార్డులు పరిశీలించిన మంత్రి, కలెక్టర్

దేవరుప్పుల: పొదుపులకే మహిళ సంఘాలు పరిమితం కాకుండా స్వయం సమృద్ధి సాధించేందుకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయిస్తున్నామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం సింగరాజుపల్లిలో డీఆర్‌డీఏ, ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కుట్టుమిషన్ కేంద్రాన్ని కలెక్టర్ శివలింగయ్యతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోజువారీ రిజిష్టర్ పరిశీలించి గైర్హాజరైన మహిళల గూర్చి వాకబు చేశారు. నిర్దేశిత సమయంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికే ఉచిత మిషన్‌లు అందిస్తామన్నారు. వీరి వెంట అదనపు కలెక్టర్ ప్రఫూల్‌దేశాయ్, డీఆర్‌డీఓ రామిరెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్, సర్పంచ్ మల్లేష్, పీఏసీఎస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, ఐకేపీ ఏపీఓ వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్

కొడకండ్ల: గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం పార్టీ స్థానిక కార్యాలయంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. పాలకుర్తిలో ఎకరం స్థలంలో రూ.2 కోట్లతో సేవాలాల్ భవనం, గుడి, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఈనెల 26న శంకుస్థాపన చేస్తున్నామని, గిరిజనులు తరలిరావాలని కోరారు.

రెండు కోట్లతో సేవాలాల్ ఆలయ నిర్మాణం

పాలకుర్తి: గిరిజన ఆరాధ్యదైవం సేవాలల్ మహారాజ్ ఆలయ నిర్మాణం తోపాటు భవన నిర్మాణానికి రూ.2కోట్లు నిధులు మంజూరు చేశామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి నియోజకవర్గంలోని 6 మండలాల గిరిజన ప్రజాప్రతినిధులు సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీతోపాటు నాయకులతో సేవాలాల్ జయంతి వేడుకలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడతూ ఈ నెల 26న పాలకుర్తిలో సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని, ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నమని తెలిపారు. సమావేశంలో నాగిరెడ్డి, శ్రీనివాస్‌రావు, నవీన్, బాలునాయక్, పాల్‌సింగ్, రవీరాథోడ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీఎస్‌ఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఖిలాషాపూర్ కేజీబీవీ, వెల్ది మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కూరెళ్లి ఉపేందర్, డాక్టర్ లయన్ ప్రతినిధులు చంద్రగిరి ఆర్యా, ప్రసాద్, ప్రభాకర్, నాగేంద్ర బాబు, సాంబమూర్తి, రఘునాథపల్లి లయన్స్ ప్రతినిదులు శంకర్‌రెడ్డి, రాజు, ప్రదీప్, సోమేశ్వర్ పాల్గొన్నారు.

క్లోరిన్ బాధితులకు పరామర్శ


బాధితులను పరామర్శిస్తున్న జంగా రాఘవరెడ్డి


గ్యాస్ లీకేజైన ప్రాంతంలో నాయకులు

జనగామ: క్లోరిన్ గ్యాస్‌తో అస్వస్థతకు గురైన బాధితులను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కాంగ్రెస్, సీపీఎం నాయకులు శుక్రవారం వేర్వేరుగా పరామర్శించారు. అలాగే సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితుల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలని పేర్కొన్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి.. మెరుగైన వైద్యం అందించే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. క్లోరిన్ లీకేజీ ఘటనపై టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య కలెక్టర్‌తో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్యం అందిచాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని వారు పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులకు పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపై లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. బొట్ల శ్రీనివాస్, ఇర్రి అహల్య, రాపర్తి రాజు, జోగు ప్రకాష్, చందు, మిట్యానాయక్, వెంకట మల్లయ్య, లింగం, విష్ణు తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా.. బాధితులను గురువారం రాత్రి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. ఆయన వెంట డాక్టర్లు రాజమౌళి, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

'ఎర్రబెల్లి'ని విమర్శించే హక్కు లేదు


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

దేవరుప్పుల: ఆరు పర్యాయాలు శాసనసభ్యుడిగా ఎన్నికై చట్టసభల్లో ప్రజల కోసం నిరంతరం తపించే మంత్రి దయాకర్‌రావును విమర్శించే హక్కు ప్రతిపక్షాలకు లేదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. డెబ్బై ఏండ్ల నుంచి జరగని అభివృద్ధిని కేసీఆర్ హయాంలో మంత్రి దయాకర్‌రావు చేశారని కొనియాడారు. అభివృద్ధి ప్రదాత దయన్నపై అసత్య, అవినీతి ఆరోపణలు విడ్డూరంగా ఉందన్నారు. బస్వ మల్లేషమ్, సుందర్‌రామిరెడ్డి, రమేష్‌రెడ్డి, ప్రవీణ్, జలందర్‌రెడ్డి, అర్జున్, భిక్షపతి, రవి, రాజు, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


చిల్పూరు: ఉపాధ్యాయులతో విద్యార్థులు


జఫర్‌గఢ్ తిమ్మంపేట పాఠశాలలో..


దేవరుప్పుల ప్రాథమిక పాఠశాలలో..


పదమటికేశ్వాపూర్‌లో..

వివిధ పాఠశాలల్లో స్వయంపాలన దినోత్సం

చిల్పూరు/జఫర్‌గఢ్/దేవరుప్పుల/ బచ్చన్నపేట: చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట ఉన్నత పాఠశాల, జఫర్‌గఢ్ మండలంలోని జఫర్‌గఢ్, తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతోపాటు కస్తూర్బా పాఠశాల, దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల(చెర్ల), ధర్మాపురం పాఠశాల, బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశ్వాపూర్ ప్రభుత్వ సెకండరీ పాఠశాలలో స్వయం స్వపరిపాలనా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

ఊసరవెల్లిలా రంగులు మార్చే కేసీఆర్

మాజీ మంత్రి షబ్బీర్ అలీ


మాట్లాడుతున్న షబ్బీర్ అలీ, పక్కన రేవంత్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం కేసీఆర్, కల్వకుంట్ల కుటుంబం ఊసరవెల్లి రంగులు మార్చినట్లు మాటలు మారుస్తారని మాజీ షబ్బీర్ అలీ ఎద్దేవా చేశారు. డివిజన్ కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సభలో షబ్బీర్ అలీ మాట్లాడారు. సీఎం కేసీఆర్ దళితులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించిన ఆయన.. టీఆర్‌ఎస్ నేతలు మరోసారి దగాకోరు మాటలు చెపితే చెప్పులతో కొట్టండన్నారు. కేటీఆర్ తెలంగాణ ఉద్యమకారుడు అని చెప్పుకుంటాడని, ఉద్యమ సమయంలో అమెరికాలో బాత్‌రూమ్‌లు సాఫ్ చేశారన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే పాదయాత్ర

రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకునేందుకే రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్నారని జంగా రాఘవరెడ్డి అన్నారు. అనంతరం పాంనూర్‌లోని రేవంత్‌రెడ్డి విడిది క్యాంపు వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో అవినీతి ప్రభుత్వం రాజ్యమేలుతోంది.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కబ్జాకోరు.. ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాసలీలల రాజయ్య అని రాఘవరెడ్డి అన్నారు.

ఎన్నికల ముందు దోస్తీ.. అనంతరం కుస్తీ

ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య కేవలం ఎన్నికలప్పుడే ఇద్దరం ఒక్కటే అని దోస్తీ చేస్తూ ప్రజలను మోసం చేస్తారని, అనంతరం కుస్తీ పడుతూ ప్రజా సమస్యల్ని పట్టించుకోరని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. దళితబంధు పేరిట నియోజవకర్గంలో 2,500మంది వద్ద రూ.3లక్షల చొప్పున ఎమ్మెల్యే రాజయ్య వసూలు చేశారని ఆరోపించారు. ఇదిలా ఉండగా.. సమావేశంలో జంగా మాట్లాడుతూ సింగపురం ఇందిరను కాంగ్రెస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అంటూ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంబోధించడంతో ప్రజలు, పార్టీ శ్రేణులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సీతక్క, దయాసాగర్‌రావు, సుదర్శన్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, అంజన్‌కుమార్‌యాదవ్, సిరిసిల్ల రాజయ్య, సాంబయ్య, వినోద్, అమృతరావు ఉన్నారు.

బీజేపీ విధానాలను ఎండగట్టాలి

జఫర్‌గఢ్: దేశంలో బీజేపీ అనుసరిస్తున్న మతతత్వ విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ కోరారు. పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పుగల్లులో పాదయాత్ర కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిపై చిన్నచూపు చూస్తుందన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమను నెలకొల్పుతామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నెలకొల్పడం లేదన్నారు. ప్రజలను మోసం చేసిన బీజేపీని రానున్న ఎన్నికల్లో గద్దెదింపాలన్నారు. రాష్ట్రంలో, దేశంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుద్యోగులను పట్టించుకునేవారే లేరన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి ఇందిరాపార్కు నుంచి లాంగ్‌మార్చ్ పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొమ్మినేని వెంకట్‌రెడ్డి, ముసలయ్య, పెండ్యాల సమ్మయ్య, ఎండి యాకుబ్‌పాష, షాబుద్దీన్ పాల్గొన్నారు.

బీజేపీతోనే ప్రజలకు సమన్యాయం

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రజలకు బీజేపీతోనే సమన్యాయం జరుగుతుందని పార్టీ రాష్ట్ర నాయకులు, సామాజిక సేవా కర్త ముక్కెర తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్థానికేతరుడు అయిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రెండుసార్లు ఈ నియోజకవర్గం నుంచి గెలిచి ఈ ప్రాంతానికి చేసిన ఏమీ అభివృద్ధి లేదని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు


వనపర్తిలోని శివాలయం

స్టేషన్‌ఘన్‌పూర్: మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా డివిజన్ కేంద్రంలోని పార్వతీ సమేత శ్రీస్వయంభూ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూజారుల మంత్రోచ్చరణల మధ్య శివపార్వతుల కల్యాణాన్ని శాస్త్రోయుక్తంగా చేపట్టగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పూజారులు రామలింగయ్యశర్మ,రజోస్యం నాగరాజుశర్మ, శ్రీనివాస్‌శర్మ, ప్రవీణ్‌శర్మ, అక్షరశర్మ, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, గట్టు రమేష్, మహంకాళి రవీందర్, చింతకుంట్ల జగన్‌రెడ్డి, పాలకుర్తి సోమశేఖర్, గోలి శ్రీనివాస్, గన్ను శ్రీను, గన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన శివాలయాలు

లింగాలఘణపురం: మండలంలోని పలు గ్రామాల్లోని శివాలయాలను భక్తులు మహాశివరాత్రి సందర్భంగా ముస్తాబు చేశారు. ఆలయాలకు రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. 18న మహాశివరాత్రిన శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. మండల కేంద్రంలోని వీరన్నగుట్ట, వనపర్తి, నవాబుపేట, వడిచర్ల, చీటూరు గ్రామాల్లోని శివాలయాలల్లో ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

పరిష్కారం దిశగా ఇందిరమ్మ ఇళ్ల సమస్య


లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

జనగామ రూరల్: 25 రోజుల నుంచి జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద చేస్తున్న ఆందోళనలకు స్పందించిన కలెక్టర్ శివలింగయ్య రెవెన్యూ అధికారులు, సీపీఎం నాయకులతో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం చర్చలు జరిపారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల నుంచి ఇళ్ల పట్టాలు పొంది ఇల్లు లేక అద్దె భవనంలో ఉంటున్నారని అన్నారు. మూడో విడత ఇందిరమ్మ పథకం ద్వారా పట్టాలు ఇచ్చి స్థలం చూపించలేదని అన్నారు. ఆస్థలంలో నిర్మించుకున్న ఇళ్లను తొలగించి ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మించి ఇస్తామని చెప్పి అందించలేదని తెలిపారు. నిర్మాణం పూర్తి కాకముందే లబ్దిదారులను ఎంపిక చేస్తామని నోటిఫికేషన్ విడుదల చేయడం విడ్డురంగా ఉందని అన్నారు. కాగా ఆర్డీఓ మధుమోహన్, తహసీల్దార్ రవీందర్ వారం రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్, నాయకులు జోగు ప్రకాష్, రాజు, అహల్య, విజేందర్, చందు నాయక్ పాల్గొన్నారు.


సర్కార్ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం

రఘునాథపల్లి: సర్కార్ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని.. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి అప్పులపాలు కావొద్దని రాష్ట్ర ఆరోగ్యశాఖ సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాస్ అన్నారు. సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పీహెచ్‌సీ ఆవరణలో ఆయన వైద్యులతో కలిసి మొక్కలు నాటి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రుల ఆవరణలో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా మొక్కలు పెంచాలని చెప్పారు. సుగుణాకర్‌రాజు, సుధీర్, రవీందర్, అశోక్‌కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

కంటి పరీక్షలకు ఇబ్బంది లేకుండా చూడాలి

జనగామ రూరల్: 'కంటి వెలుగు' శిబిరాల్లో ప్రజలకు నిర్వహించే పరీక్షల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలని కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య అన్నారు. శుక్రవారం జనగామ మండలం పెంబర్తిలోని శిబిరాన్ని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. డిమాండ్‌కు అనుగుణంగా కంటి అద్దాలు సిద్ధం చేయాలని సూచించారు. సిద్ధం చేయాలన్నారు. కంటి పరీక్షలకు వచ్చిన వారికి ఎలాంటి పూర్తిగా సహకరించి వారి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రాంరెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి


మన్‌సాన్‌పల్లిలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

బచ్చన్నపేట: గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి వన నర్సరీలు, పల్లె ప్రగతి పనులు, ఈజీఎస్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. మొక్కల చుట్టూ గడ్డి, ఇతర మొక్కలను తొలగించి ముళ్ల కంచెను ఏర్పాటు చేయాలన్నారు. క్రమంతప్పకుండా నీరు పట్టాలని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

చట్టం ప్రకారం దత్తత తీసుకోవాలి

జనగామ రూరల్: పిల్లలను చట్టం ప్రకారం దత్తత తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి జయంతి అన్నారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఆమె శుక్రవారం మాట్లాడుతూ.. స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన దంపతులకు నాలుగో సంతానంగా జన్మించిన ఐదు నెలల పాపను కాజీపేట మండలం రాంపూర్‌కు చెందిన దంపతులకు నోటరీ ద్వారా 2022 అక్టోబర్ 4న దత్తత ఇచ్చారని పేర్కొన్నారు. అయితే సర్వేలో భాగంగా ఈనెల 4న అంగన్‌వాడీ టీచర్ వెళ్లి చూడగా శిశువు అక్కడ లేకపోవడంతో ఐసీడీఎస్‌కు సమాచారం ఇవ్వగా విచారణ చేపట్టారని తెలిపారు. పొంతనలేని సమాధానం ఇవ్వడంతో పోలీసులకు ఫిర్యాదు చేసి జిల్లా చైల్డ్‌లైన్ ముందు హాజరు పర్చగా కౌన్సిలింగ్ ఇచ్చి పాపను తల్లిదండ్రులకు అప్పగించినట్లు వివరించారు. అక్రమంగా దత్తత తీసుకుంటే హక్కులు కోల్పోతారని, తల్లిదండ్రులకు పోషించే స్థితి లేకపోతే ప్రభుత్వానికి అప్పగించాలని సూచించారు. కార్యక్రమంలో రవికాంత్, కవిత, పద్మావతి, నాగరాజు పాల్గొన్నారు.